# విశాలాంధ్ర ప్రకాశం జిల్లా

# యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలేవి?

వ్యాపారంగా మారిన విద్య

డీఎస్సీ ఊసే లేదు

అమ్మ ఒడి ఇచ్చి.. నాన్న బుడ్డితో లాక్కుంటున్న ప్రభుత్వం

ఏఐఎస్ఎఫ్ పోరాటంతోనే విద్యా వ్యవస్థలో మార్పులు

ఏఐఎస్ఎఫ్ జాతీయ మాజీ అధ్యక్షుడు గుజ్జుల ఈశ్వరయ్య

**విశాలాంధ్ర-కనిగిరి:** వైసీపీ పాలనలో రాష్ట్రంలో యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేవని, విద్య వ్యాపారంగా మారిందని, రాష్ట్రంలో పేదవారికి ప్రభుత్వ పాఠశాల విద్య, ధనవంతులకు కార్పొరేట్ విద్య అమలవుతోందని, సీఎం జగన్ అమ్మఒడితో రూ.13వేలు ఇచ్చి నాన్న బుడ్డి తో వాటిని లాక్కుంటున్నాడని ఏఐఎస్ఎఫ్ జాతీయ మాజీ అధ్యక్షుడు గుజ్జుల ఈశ్వరయ్య విమర్శించారు. ఇంజనీరింగ్ మెడికల్ కాలేజీల్లో 50 శాతం సీట్లు అమ్మకానికి పెట్టి విద్యావ్యవస్థకే తూట్లు పొడిచిన ఘనత జగన్‌కు దక్కుతుందని ఎద్దేవా చేశారు. శనివారం కనిగిరిలో జరిగిన ఏఐఎస్ఎఫ్ 88వ వార్షికోత్సవ బహిరంగ సభలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. 50 వేల ఉపాధ్యాయ నియమకాలు భర్తీ ఎప్పుడు జరుగుతాయని నిరుద్యోగులు ఆశగా ఎదురు చూస్తున్నారన్నారు. ఏఐఎస్ఎఫ్ వీరోచితంగా పోరాటంతో విద్యావ్యవస్థలో సమూల మార్పులు వచ్చాయని అన్నారు. 88వ వార్షికోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసి యువతకు శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థినీ విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన యువతీ యువకులకు స్వర్గీయ ఏఐఎస్ఎఫ్ నాయకులు కామ్రేడ్ సయ్యద్ మహమ్మద్ కైఫ్ జ్ఞాపకార్థం విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందించారు. జిల్లా ఏఐఎస్ఎఫ్ మాజీ నాయకులు సయ్యద్ యాసీన్ మాట్లాడుతూ విద్య కాషాయకరణ జరుగుతుందని, ప్రజలను కులం మతం పేరుతో విడదీసి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పాలన చేస్తున్నాయన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విద్యారంగ వ్యతిరేక విధానాలకు యువత పోరాటాల ద్వారా సమాధానం చెప్పాలని పిలుపునిచ్చారు. తొలుత ఏఐఎస్ఎఫ్ జెండా ఆవిష్కరణ చేసి అమరవీరులకు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఐఎస్ఎఫ్ నాయకులు జీపి రామారావు, గుజ్జుల బాలిరెడ్డి, పుట్ట సుబ్బారావు, జిల్లా ఉపాధ్యక్షుడు సిహెచ్ పవన్ కళ్యాణ్, మండల కన్వీనర్ సయ్యద్ ఇఫ్రాజ్, టౌన్ కన్వీనర్ గూడూరి సురేష్, కాశిరాజు ,యేసు బాబు, విజయకాంత్, కె రమేష్, తాషిర్ పాల్గొన్నారు.

## వృద్ధులకు అన్నదానం

**విశాలాంధ్ర-దర్శి:** దర్శి సాయి బాబా వృద్ధ ఆశ్రమంలో వృద్ధులకు ముండ్లమూరు మండలంలోని వేముల గ్రామానికి చెందిన ఆర్ఎంపీ డాక్టర్ కుందుర్తి రమేష్ సుగుణాల కుమారుడు కుందుర్తి నవీన్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా దర్శిలోని సాయిబాబా వెంకటరమణ వృద్ధాశ్రమాల్లోని వృద్ధులకు కుటుంబ సభ్యులు అన్నదానం నిర్వహించారు. నవీన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం నవీన్ జ్ఞాపకార్థంగా ఆయన స్నేహితులు, బంధుమిత్రులు, వృద్ధుల మధ్య కేక్ కట్ చేసి మిఠాయిలను పంచిపెట్టారు. కే ప్రసూన, కే రమేష్, కే గౌరీ ప్రత్యూష, ప్రభాకర్, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షుడిగా చాటకొండ

**విశాలాంధ్ర-మార్కాపురం:** అంత ర్జాతీయ ఆర్యవైశ్య మహాసభ ఉపా ధ్యక్షులుగా మార్కాపురం పట్టణా నికి చెందిన ప్రముఖ వ్యాపారులు చాటకొండ నాగరాజు నియమి తులయ్యారు. ఈ మేరకు నాగ రాజుకు అంతర్జాతీయ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు టంగుటూరి రామకృష్ణ నుంచి శనివారం అధికారికంగా ఉత్తర్వులు అందాయి. నాగరాజు ఆర్య వైశ్య యువజన సంఘంలో చురుకైన పాత్ర పోషిస్తున్నారు. మున్సిపల్ చైర్మన్ చిర్లంచర్ల బాల మురళి కృష్ణ, ఎంఎస్ఎంఈ రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ మేడా బద్రీ నాథ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ఆర్య వైశ్య సమజాభివృద్ధి కోసం కృషి చేస్తానని అన్నారు.

## నాయి బ్రాహ్మణ సంఘం ఏకగ్రీవ ఎన్నిక

**విశాలాంధ్ర-దొనకొండ:** స్థానిక శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానంలో గౌరవ అధ్యక్షులు బొమ్మలాపురం వెంకటయ్య ఆధ్వర్యంలో దొనకొండ మండల నాయి బ్రాహ్మణ సంఘం ఎన్నిక శనివారం ఏకగ్రీవంగా జరిగింది. అధ్యక్షులు ఇడుమకంటి మస్తానయ్య, ఉపాధ్యక్షులు గుడిపాటి శ్రీను, కార్యదర్శి గుడిపాటి నాసరయ్య, సహాయ కార్యదర్శి బొమ్మలాపురం అంజి, కోశాధికారి గుడిపాటి రఘుపతి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నాయి బ్రాహ్మణ సంఘం ఐక్యతకు, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని సంఘ సభ్యులు తెలిపారు.

## ఎమ్మెల్యేకు కస్తాల బాలాజీ శుభాకాంక్షలు

**విశాలాంధ్ర-హనుమంతునిపాడు:** సీఎం జగన్ ఆశీస్సులతో ఆచార్య రంగ వ్యవసాయ విశ్వవిద్యాలయ సభ్యుడిగా నియమతులైన కనిగిరి ఎమ్మెల్యే బుర్ర మధుసూదన్ యాదవ్‌ను శనివారం హనుమంతునిపాడు మండలంలోని తిమ్మారెడ్డిపల్లి వైసీపీ ఇంచార్జ్ కస్తాల బాలాజీ మర్యాదపూర్వకంగా కలసి శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. వైసీపీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఉచిత ఆయుర్వేదిక్ శిబిరం ప్రారంభం

**విశాలాంధ్ర-గిద్దలూరు:** పట్టణంలోని పెద్ద కూరగాయల మార్కెట్ దగ్గర షాధిఖానలో డాక్టర్ మహమ్మద్ రఫీ అధ్వర్యంలో సంపూర్ణ ఆయుర్వేద నిలయం గట్ కేసరి హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత ఆయుర్వేదిక్ శిబిరాన్ని శనివారం గిద్దలూరు యస్ఐ మహేష్ ప్రారంభించారు. దాదాపు 150 మంది ఉచిత వైద్యం పొందారు. 12 వార్డు కౌన్సిలర్ పీ ఖాదర్ ఖాన్, మాజీ సర్పంచ్ మండ్ల శేఖర్, కొమరోలు భాస్కర్, ఆయుర్వేదిక్ వైద్యులు వెంకటేశ్వర్లు, గుడిసె మహబూబ్ బాషా, ఖాజా హుస్సేన్, లతీఫ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఏఐఎస్ఎఫ్ జండా ఆవిష్కరణ... భారీ ర్యాలీ

**విశాలాంధ్ర-కనిగిరి:** ఏఐఎస్ఎఫ్ 88వ వార్షికోత్సవ సందర్భంగా కనిగిరి జూనియర్ కళాశాల వద్ద విద్యార్థి సంఘ నాయకులు ఏఐ ఎస్ఎఫ్ జండాను ఆవిష్కరించి విద్యా వ్యవస్థలో ఉన్న సమస్యలను ప్రభుత్వం సత్వరమే పరిష్కరించాలని నినాదాలు చేశారు. అనంతరం ఏఐఎస్ఎఫ్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో కనిగిరి పురవీధుల్లో భారీ ర్యాలీ జరిగింది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విద్యారంగ వ్యతిరేక విధానాలను ఉడనాడాలని పిలుపునిచ్చారు. ఏఐఎస్ఎఫ్ మాజీ నాయకులు జి పి రామారావు, గుజ్జుల బాలిరెడ్డి, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు సిహెచ్ పవన్ కళ్యాణ్, మండల కన్వీనర్ సయ్యద్ ఇఫ్రాజ్, టౌన్ కన్వీనర్ గూడూరి సురేష్, కాశి రాజు, యేసు బాబు, విజయకాంత్, కె రమేష్, తాసిల్ ఇతర నాయకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## కేతగుడిలో నా భూమి నా దేశం

**విశాలాంధ్ర-తర్లుపాడు:** ఆజాదీకా అమృత మహోత్సవంలో భాగంగా నా భూమి నాదేశం నేల తల్లికి వందనం అనే కార్యక్రమాన్ని మండలంలోని కేతగుడి సచివాలయ పరిధిలో మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు, కేతగుడి గ్రామ సర్పంచ్ దూదేకుల పెద్ద మస్తాన్ ఆధ్వర్యంలో మువ్వన్నెల జాతీయ జెండాను ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విశ్రాంత జవానును పూలమాలవేసి శాలువలతో ఘనంగా సన్మానించారు. గ్రామ సర్పంచ్ డి పెద్ద మస్తాన్, మండల వైసీపీ సీనియర్ నాయకుడు సూరెడ్డి రామసుబ్బారెడ్డి, వెలుగు ఏపీఎం దుగ్గ పిచ్చయ్య, ఏపీవో నాగరాజు, సచివాలయ కన్వీనర్ మల్లారెడ్డి, స్కూల్ కమిటీ చైర్మన్ రమేష్, సచివాలయ సిబ్బంది, గ్రామంలోని మహిళలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

**విశాలాంధ్ర-కురిచేడు:** రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల సారంగా అచ్చం నాయుడు ఆశీస్సులతో నిర్వహిస్తున్న పచ్చదనం కార్యక్రమమును స్థానిక తెలుగుదేశం నాయకులు మొగల్ మస్తాన్వలి గంధం గురునాథం తెలుగుదేశం పార్టీ ప్రకాశం జిల్లా మాజీ లీగల్ సెల్ అధ్యక్షులు పరిటాల సురేష్ శనివారం మొక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అడవులు రోజురోజుకు అంతరించిపోతున్నాయని అందుకే సకాలంలో వర్షాలు పడటం లేదని అన్నారు. ప్రకృతిని రక్షించాలని పర్యావరణ పరిరక్షణకు మనందరి బాధ్యతని ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని పర్యావరణానికి పాడుకోడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మోషే మస్తాన్వలి సుబ్బారావు మహిళలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## మండల సర్వసభ్య సమావేశం రసాభాస

**విశాలాంధ్ర-తాళ్లూరు:** ప్రశాంత వాతావరణంలో ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు అధ్యక్షతన ప్రారంభమైన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం సినీ పక్కిలో ఒక్కసారిగా వేడెక్కింది. సభ ప్రారంభమై ఆర్డబ్ల్యూఎస్ ఏఈ శ్రీనివాసరావు తన శాఖకు సంబంధించిన వివరాలు అందించి సభ్యులు అడిగిన ప్రశ్నలకు సరైన సమాధానాలు ఇవ్వడం తదుపరి గృహ నిర్మాణ శాఖ ఏఈ కోటిరెడ్డి తమకు శాఖకు సంబంధించిన అంశాలపై మాట్లాడుతుండగా రజానగరం సర్పంచ్ ఎస్కే కాలేశా వలి సమస్యలపై ఏకరువు పెడుతున్న సమయంలో గ్రామ సమస్యలు పరిష్కరించడంలో గ్రామ కార్యదర్శులు, రెవిన్యూ అధికారులు సమావేశంలో లేకపోవడంపై వారికి సర్వసభ్య సమావేశంతో పనిలేదని ఎంపీడీవో వై శ్రీనివాసరావు చెప్పడంతో ఒక్కసారిగా సభ వేడెక్కింది. ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు, జడ్పీటిసి మారం వెంకటరెడ్డి, మండల ఉపాధ్యక్షులు ఐ వెంకటేశ్వర్ రెడ్డి, ఇతర వైసీపీ ప్రజా ప్రతినిధులు ప్రజా సమస్యలను గ్రామ సమస్యలు పరిష్కరించడానికి కార్యదర్శులు, వీఆర్వోలు లేకుండా సభ నిర్వహించడం ఏమిటంటూ ఎంపీడీవో వై శ్రీనివాస్ రావు చర్యలకు నిరసనగా సభ నుండి వాకవుట్ చేశారు. కొద్దిసేపు సమావేశంలో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. ప్రజా ప్రతినిధులు సభ నుండి వాకౌట్ చేయడంతో చేసేది లేక సర్వసభ్య సమావేశ కన్వీనర్ ఎంపీడీవో వై శ్రీనివాసరావు సభను ముగించారు. ఒకవైపు మండల పరిషత్ అధికారి మరోవైపు ప్రజా ప్రతినిధులు ఎవరికి వారే భేషాజాలకు పోయి, ప్రజాసమస్యలు పరిష్కరించే ఇలాంటి సమావేశాన్ని అర్ధాంతరంగా ముగించడంపై కొందరు పెదవి విరుస్తున్నారు.

## జనహృదయాల్లో నిలిపోయిన మల్లవరపు జాన్

**విశాలాంధ్ర-ఒంగోలు టౌన్:** మహాకవి జాషువాతో సమానంగా మధురకవి మల్లవరపు జాన్ పద్య కవిత్వం రాసి పదుగురి హృదయాలలో నిలిచిపోయారని జిల్లా కోర్టు స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ పీవీ రెడ్డి పేర్కొన్నారు. మధురకవి, మల్లవరపు జాన్ మధుర సాహిత్య భారతి వ్యవస్థాపక అధ్యక్షులు మల్లవరపు జాన్ 17వ వర్ధంతిని పురస్కరించుకొని జానుడి- సెంటర్ ఫర్ లిటరేచర్ అండ్ ఆర్ట్స్ ఆధ్వర్యంలో ఒంగోలు శ్రీనగర్ కాలనీలోని జుపిటర్ హైస్కూల్లో శతక పద్య పోటీ నిర్వహించారు. జూపిటర్ హై స్కూల్, నెక్స్ట్ జెన్ ఇంటర్నేషనల్ స్కూల్, హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ తదితర పాఠశాలలకు చెందిన 200 మందికి పైగా చిన్నారులు శతక పద్యాల పోటీకి హాజరయ్యారు. అనంతరం నిర్వహించిన బహుమతి ప్రధానోత్సవ సభకు జూపిటర్ హైస్కూల్ కరస్పాండెంట్ ఏ వంశీకృష్ణ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ పీవీ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. విద్యార్థులు వారిలోని ఏకసంధాహ శక్తిని పెంపొందించుకోవడానికి ఇటువంటి పద్య పోటీలు ఉపకరిస్తాయని అన్నారు. శతక పద్యాల అధ్యయనం ద్వారా విద్యార్థులకు నీతి, మానవీయ విలువలు, లోకరీతి తెలుస్తుందని తల్లిదండ్రులు విద్యార్థులను ఇటువంటి పోటీలలో పాల్గొనేలా ప్రోత్సహించాలని కోరారు. జానుడి సాహితీ సంస్థ డైరెక్టర్ డాక్టర్ నూకతోటి రవికుమార్ సంధానకర్తగా వ్యవహరించి పోటీలను నిర్వహించారు. నిర్వాహకులు తొలుత మధురకవి మల్లవరపు జాన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. జూపిటర్ హై స్కూల్ ప్రిన్సిపల్ బి భార్గవి, ఉపాధ్యాయులు ఏ అన్నపూర్ణ, జే. అరుణ, ఎస్. రజని, చిన్నారులు పాల్గొన్నారు.

## సన్నిధి రాజారావు ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

**విశాలాంధ్ర-పెద్దదోర్నాల:** సన్నిధి రాజారావు హేమా ఆదరణ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం ఉచిత కంటి, వైద్య శిబిరం నిర్వహించడం ఎంతో అభినందనీయమని, దోర్నాల ఎంపీపీ భర్త గుమ్మ పద్మజ యల్లేష్ తెలిపారు. శనివారం మండల కేంద్రమైన దోర్నాల మండలంలోని, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని ఆడిటోరియం నందు సన్నిధి రాజారావు హేమా ఆదరణ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో మెగా ఉచిత కంటి వైద్య శిబిరం మరియు,గుండె (ఈసిజి) చెకప్, షుగర్ వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసేన సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న, ఎంపీపీ భర్త గుమ్మ పద్మజ యల్లేష్, మరియు దోర్నాల సర్పంచ్ చిత్తూరు హారిక లు మాట్లాడుతూ సన్నిధి రాజారావు ట్రస్ట్ ఆధ్వర్యంలో, ఏదో ఒక కార్యక్రమం నిర్వహించటం, అభినందనీయమని తెలియజేశారు. అనంతరం మండలంలోని పలు గ్రామాల నుండి, వృద్ధులు కంటి పరీక్షలు నిర్వహించుకున్నారు. ఈ వైద్య శిబిరంలో నంద్యాల శాంతిరాం మెడికల్ కాలేజ్,మరియు జనరల్ హాస్పిటల్ కంటి ఆసుపత్రి వైద్యులు వైద్య సేవలు అందించారు.దాదాపు200 మందికి పరీక్షలు నిర్వహించారు. వారిలో శస్త్ర చికిత్స కోసం 100 మందిని ఎంపిక చేసి వారిని నంద్యాల కు తరలిస్తున్నట్లు తెలిపారు..మరియు అలాగే గుండె (ఈసిజి) చెకప్ కు 100మందికి చికిత్స నిర్వహించారు. కార్యక్రమంలో ట్రస్ట్ కమిటీ చైర్మన్ సన్నిధి కిషోర్ కిరణ్ కుమార్, మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ చిత్తూరి హారిక,ఉప సర్పంచ్ రసూల్, వైఎస్ఆర్సీపీ మండల ఉపాధ్యక్షులు వెన్నా కాశీ రెడ్డి, వైఎస్ఆర్సీపీ నాయకులు గుమ్మ యల్లేష్, వర్ధన్, సంగటి సుధాకర్, కే శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి మోహన్ రావు,నాగరాజు పాల్గొన్నారు.

## పకడ్బందీగా ఓటర్ జాబితా సర్వే

**విశాలాంధ్ర-మర్రిపూడి:** ఓటర్ల జాబితా రూపించేందుకు చేపట్టిన ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని, పక్కాగా చేయాలని డిప్యూటీ తాసిల్దార్, నారదమని శనివారం సూచించారు. శనివారం ఆయన తాసిల్దార్ కార్యాలయంలో బిఎల్ఓలతో సమావేశం నిర్వహిస్తూ ప్రతి 18 సంవత్సరాల నిండిన యువతి యువకులకు ఓటు హక్కు కల్పించాలన్నారు. మరణాలు వివాహమయ్యి వెళ్లిన వారి పేర్లను ఓట్లను తొలగించాలన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ కృష్ణారావు, డిప్యూటీ తాసిల్దార్, ఆర్ఐ, రమణ తదితరులు పాల్గొన్నారు.

## గుజ్జులకు రవీంద్ర కుటుంబం నివాళి

**విశాలాంధ్ర-కనిగిరి:** శ్రమజీవుల హక్కుల సాధన కోసం అలుపెరగని పోరాటాలు చేసిన ఆదర్శ కమ్యూనిస్టు స్వాతంత్ర సమరయోధులు సిపిఐ పూర్వ జాతీయ కార్యదర్శి మాజీ ఎంపీ కామ్రేడ్ గుజ్జుల యల్లమందారెడ్డి-సరళ దేవి దంపతులకు కుమారుడైన గుజ్జుల రవీంద్ర-గాబ్రియల్ దంపతులు శనివారం నివాళులర్పించారు. కనిగిరి పామూరు బస్టాండ్ లోని యల్లమందరెడ్డి, సరళ దేవి విగ్రహాలకు పూలమాలేసి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా గుజ్జుల రవీంద్రారెడ్డి మాట్లాడుతూ గుజ్జుల యల్లమందరెడ్డి తొలితరం కమ్యూనిస్టుగా నేటి తరానికి స్ఫూర్తి దాతగా నిలవటం అదృష్టం అన్నారు. శాసనసభ పార్లమెంటులోనూ ప్రజల వానిని వినిపించి ప్రజాక్షేత్రంలోనూ, చట్టసభల్లోనూ ప్రజల కోసం పాటుపడ్డ ధన్యజీవి కడుపున పుట్టటం అదృష్టం అన్నారు. ఆదివారం ఒంగోలులో జరగనున్న కామ్రేడ్ గుజ్జుల ఎల్లమందరెడ్డి శతజయంతి ఉత్సవాలకు జరపటం సంతోషంగా ఉందన్నారు. గుజ్జుల రవీంద్ర కుమార్తె గుజ్జుల ప్రియ, మనవరాలు గుజ్జుల లయనేతో పాటు సిపిఐ నాయకులు సిపిఐ జిల్లా రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య, జిల్లా సిపిఐ కార్యదర్శి వర్గ సభ్యులు వై రవీంద్రబాబు, సయ్యద్ యాసీన్, జీపి రామారావు, బాలిరెడ్డి, సుబ్బారావు, వై భాస్కరరావు, సిహెచ్ పవన్ కళ్యాణ్, ఇఫ్రాస్ తదితరులు పాల్గొన్నారు.

టీటీడీ బోర్డు నూతన చైర్మన్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన తిరుపతి శాసనసభ్యులు భూమన కరుణాకరరెడ్డిని ఆయన నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలిపిన ఒంగోలు పార్లమెంట్ సభ్యుడు మాగుంట శ్రీనివాసులురెడ్డి.

## ఆజాది అమృత మహోత్సవాలు

**విశాలాంధ్ర-వెలిగండ్ల:** ఆజాదీకా అమృత్ మహోత్సవంలో భాగంగా నా భూమి నాదేశం కార్యక్రమాన్ని పురస్కరించుకొని గుడిపాటి పల్లి గ్రామపంచాయతీలోని గ్రామ సచివాలయం వద్ద నా దేశం నా భూమి శిలాఫలకాన్ని గ్రామ సర్పంచ్ కటికల రిబ్కావెంకతరత్నం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ భారత ప్రభుత్వం 75 ఏళ్ల స్వతంత్రాన్ని పురస్కరించుకొని ఆజాద్ ఇక అమృత మహోత్సవ కార్యక్రమాలను ప్రతి గ్రామ గ్రామాన నిర్వహించడం ఆనందదాయకమని అన్నారు. అనంతరం కనిగిరి నియోజకవర్గ వైసిపి నాయకులు వెంకటరత్నం, సింగిల్ విండో అధ్యక్షులు కాకర్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నా భూమి నా దేశం పేరుతో నిర్వహిస్తున్న ఈ మహోత్తర కార్యక్రమంలో దేశం కోసం పోరాడిన వీరులను స్మరించుకోవడం ద్వారా వారి స్ఫూర్తితో ప్రజలు ముందుకు సాగేందుకు దోహదం డుతుందని అన్నారు. అమరవీరుల త్యాగాలను స్మరించుకుని వారి బాటలో కొనసాగాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా సచివాలయం వద్ద జాతీయ జండను ఆవిష్కరించి గ్రామ ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు అనంతరం మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ నాగేశ్వరరావు, పంచాయతీ సెక్రెటరీ షకీలా వార్డు సభ్యులు అశోక్ ఎఫ్ఏ శరత్ వీఆర్ఏ సోని ,వైసీపీ నాయకులు గుంటయ్య, కిరణ్ వలంటీర్లు పాల్గొన్నారు.

## పెద్దారవీడులో నేలతల్లికి వందనం

**విశాలాంధ్ర-పెద్దారవీడు:** మండలంలోని రామయపాలెం పోతంపల్లి తోకపల్లి, దేవరాజుగట్టు కంభంపాడు. గ్రామాలలో మాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా ఆజాద్ కా అమృత్సర్ మహోత్సవ కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తోక పల్లి సర్పంచ్ జిల్లెల మల్లేశ్వరి. ఖమ్మంపాడు సర్పంచ్ బెజవాడ ఆదాము. పోతం పల్లి సర్పంచ్ రామాంజనేయులు. రామాయపాలెం సర్పంచి పొందుగుల వెంకటరెడ్డి. వీరి చేతుల మీదగా జెండాను ఎగరవేశారు. అనంతరం చెట్లను నాటారు. ఈ సందర్భంగా ఏపీఓ సాంబయ్య మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షించుకోవాలని ఆయన అన్నారు. నేల తల్లికి వందనం కార్యక్రమం నిర్వహించుకోవడం కూడా జరిగిందని ఆయన సాధించారు. గ్రామంలో అమరవీరులను స్పందించుకుంటూ వారికి వందన కార్యక్రమం జరిగిందన్నారు. మొక్కలు నాటడం ప్రతి ఒక్కరి బాధ్యతని వాటిని సంరక్షించుకోవడం కూడా ప్రతి ఒక్కరు బాధ్యత వహించాలన్నారు.చెట్టు ద్వారా మనిషికి కావాల్సిన గాలిఅందిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో ఈసి మంత్ర నాయక్.ఏపీఎం శ్రీనివాసులు టెక్నికల్ అసిస్టెంట్ సుబ్బయ్య. స్థానిక ప్రజాప్రతినిధులు. ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## ఆయన రూటే.... సెపరేటు

**విశాలాంధ్ర-నాగులుప్పలపాడు:** మండలంలోని ఉప్పుగుండూరు గ్రామ కార్యదర్శి హరిబాబు తీరు నేనేరాజు నేనే మంత్రి అన్నతీరుగా మారింది. ఇప్పటికే వివాదాస్పద ఉద్యోగిగా పేరు తెచ్చుకున్న ఆయన తాజాగా సరికొత్త వివాదానికి తావిచ్చారు. పార్కింగ్లో ఉంచుకోవాల్సిన తన బైకును ఏకంగా ఉప్పుగుండూరు పంచాయతీ కార్యాలయంలోని సమావేశ మందిరంలో పార్క్ చేశారు. దీనిపై సిబ్బంది, స్థానికులు సైతం విస్మయం వ్యక్తం చేశారు. శుక్రవారం ఉప్పుగుండూరులో ఒక మోస్తారు వర్షం పడడంతో ఆయన బండిని కార్యాలయం లోనికి తీసుకొచ్చారు. తీసుకొచ్చి బయట వరండాలో పార్కు చేశాడా..? అంటే అదీ లేదు. ఏకంగా కంప్యూటర్ గది పక్కన ఉన్న సమావేశ మందిరంలో పార్కింగ్ చేశారు. ఇక్కడ పంచాయతీ సమావేశాలు జరగడం, కార్యాలయానికి వచ్చే వారు వేచిచూస్తూ పత్రికలు చదడం చేస్తుంటారు. ఈయన మాత్రం ఏకంగా ఈ బైకుకు దీన్ని పార్కింగ్ స్థలంగా మార్చేవాడు.

## పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**విశాలాంధ్ర-యర్రగొండపాలెం:** పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ అన్నారు. శనివారం యర్రగొండపాలెం మండలంలోని మొగుళ్ళపల్లి గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. 40 లక్షలతో నిర్మించిన నూతన సచివాలయం భవనంను మంత్రి సురేష్, జడ్పీ చైర్పర్సన్ వెంకాయమ్మ ప్రారంభించారు. గ్రామంలో గడప గడప కు తిరిగి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. గ్రామస్తులు నుంచి వచ్చిన వినతులకు అక్కడికక్కడే పరిష్కరించారు. మంత్రి సురేష్ కు గ్రామంలోని ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. ప్రభుత్వ పథకాల వివరాలు ప్రజలకు తెలుపుతూ గడప గడపలో కరపత్రాలు పంపిణీ చేశారు. పథకాల ద్వారా పొందుతున్న లబ్ధితో సంతృప్తి గా ఉన్నామని ప్రజలు చెప్పారు. గ్రామంలో ప్రజల సమస్యలు తెలుసుకుంటూ అధికారుల ద్వారా అక్కడికక్కడే పరిష్కరించారు. ఏఎంసి చైర్మన్ ఉడుముల శ్రీనివాసరెడ్డి, యర్రగొండపాలెం ఎంపీపీ దొంతా కిరణ్ గౌడ్, జడ్పిటిసి చేదూరి విజయభాస్కర్, మండల కన్వీనర్ ఓబుల్ రెడ్డి, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# యల్లమందారెడ్డి జయంతి విజయవంతం చేయాలి

### సీపీఐ జిల్లా కార్యదర్శి ఎం ఎల్ నారాయణ పిలుపు

**విశాలాంధ్ర-ఒంగోలు:** నేటి తరానికి ఆదర్శ కమ్యూనిస్టు, స్వాతంత్ర సమరయోధులు, సిపిఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంపీ కామ్రేడ్ గుజ్జుల ఎల్లమందరెడ్డి శతజయంతి ఉత్సవాలు ఆదివారం స్థానిక బచ్చల బాలయ్య కళ్యాణమండపంలో నిర్వహిస్తున్నట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎం ఎల్ నారాయణ పేర్కొన్నారు. స్థానిక మల్లయ్య లింగం భవనంలో శనివారం సిపిఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నారాయణ మాట్లాడుతూ బి కే ఎస్ యు అఖిలభారత అధ్యక్షులుగా చాలా కాలం పాటు పనిచేసిన గుజ్జుల యల్లమందరెడ్డి జిల్లాలోని పశ్చిమ ప్రాంతంలో అయినా కనిగిరి ఎమ్మెల్యేగా రెండుసార్లు, మార్కాపురం ఎంపీగా ఒకసారి గెలుపొందారున్నారు. ఎలమందరెడ్డి వెంకటగిరి జమీందారీ వ్యతిరేక పోరాటం నిర్వహించి దున్నేవారికి భూమి దక్కేల పేదలకు అండగా నిలిచారన్నారు. వందలాది ఎకరాలు పేదలకు పంపిణీ చేశారన్నారు. ఆయన మరణించేంతవరకు నమ్మిన సిద్ధాంతం కోసం పోరాటం చేయడంతో పాటుగా నీతిగా నిజాయతీగా జీవించారన్నారు. పార్టీ కార్యాలయాన్ని ఇల్లు మలచుకుని ఆయన తుది శ్వాసను కూడా పార్టీ కార్యాలయంలోని విడిచారన్నారు. గుజ్జుల యల మందారెడ్డి త్యాగాలను నేటి తరానికి తెలియజేసే కార్యక్రమంలో భాగంగా ఈ శత జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా భారత పార్లమెంటరీ ప్రజాస్వామ్యం ఎన్నికల సంస్కరణలు దామాషా ఎన్నికల ఆవశ్యకత అనే అంశంపై పార్లమెంటరీ సిపిఐ పార్టీ నాయకులు బినయ్ విశ్వం స్మారక కోపన్యాసం ఉంటుందన్నారు. అలాగే ఈ కార్యక్రమంలో ప్రముఖ ఆర్థిక రాజకీయ విశ్లేషకులు పరకాల ప్రభాకర్, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కే రామకృష్ణ, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య, ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు జల్లి విల్సన్, సిపిఐ రాష్ట్ర నాయకులు మాజీ ఎమ్మెల్సీ పీజె చంద్రశేఖర్ లతో పాటుగా ప్రత్యేక ఆకర్షణగా గుజ్జుల ఎల్లమందరెడ్డి ఏకైక వారసుడు జర్మనీలో 25 సంవత్సరాలు పాటు మేయర్ గా పరిపాలన సాగించి భారతీయుల విశిష్టతను ప్రపంచానికి తెలిపిన వ్యక్తి, జర్మనీ పార్లమెంట్ సెనేట్ సభ్యులు డాక్టర్ గుజ్జుల రవీంద్ర హాజరవుతారని తెలిపారు. అలాగే సాయంత్రం గ్రామీణ వ్యవసాయ కార్మికులు స్థితిగతులు అనే అంశంపై సెమినార్ నిర్వహిస్తున్నట్లు ఈ సెమినార్కు పాండిచ్చేరి కి చెందిన బికేఎంయు జాతీయ కార్యదర్శి కామ్రేడ్ ఏ రామమూర్తి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లాలోని వామపక్ష పార్టీల నాయకులు ప్రజలు విరివిగా పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సీపీఐ నాయకులు వడ్డే హనుమా రెడ్డి,పివిఆర్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

## ఆజాది అమృత మహోత్సవాలను విజయవంతం చేద్దాం

**విశాలాంధ్ర-వెలిగండ్ల:** ఆజాదీకా అమృత్ మహోత్సవంలో భాగంగా నా భూమి నాదేశం కార్యక్రమాన్ని పురస్కరించుకొని వెలిగండ్ల గ్రామపంచాయతీలోని కస్తూర్బా గాంధీ పాఠశాల వద్ద నా దేశం నా భూమి శిలాఫలకాన్ని గ్రామ సర్పంచ్ తాతపూడి సురేష్ బాబు శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో తాతపూడి సుకుమార్ మాట్లాడుతూ భారత ప్రభుత్వం 75 ఏళ్ల స్వతంత్రాన్ని పురస్కరించుకొని ఆజాద్ అమృత మహోత్సవ కార్యక్రమాలను ప్రతి గ్రామ గ్రామాన నిర్వహించడం జరుగుతుందని, నా భూమి నా దేశం పేరుతో నిర్వహిస్తున్న ఈ మహోత్తర కార్యక్రమంలో దేశం కోసం పోరాడిన వీరులను స్మరించుకోవడం స్ఫూర్తితో ప్రజలు ముందుకు సాగేందుకు దోహదపడుతుందని అన్నారు. అమరవీరుల త్యాగాలను స్మరించుకుని వారి బాటలో కొనసాగాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా కస్తూర్బా పాఠశాల వద్ద జాతీయ జండను ఆవిష్కరించి విద్యార్థిని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు అనంతరం మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షులు కాకర్ల వెంకటేశ్వర్లు, జార్జ్ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు దేవ సహాయం, ఆదిరెడ్డి నారాయణ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రతీ ఆడబిడ్డకు తెలుగుదేశం భరోసా

**విశాలాంధ్ర-గిద్దలూరు:** టీడీపీ ఇంచార్జ్ ముత్తుముల అశోక్‌రెడ్డి ఆదేశాల మేరకు రెండవ రోజు పట్టణంలోని నల్లబండబజార్ 17వ వార్డులో మహాశక్తి కార్యక్రమం శనివారం రాత్రి నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన మినీ మేనిఫెస్టోలోని అంశాలను మహిలకు వివరించారు. మహాశక్తి ద్వారా ప్రతి ఇంటిలోని ఆడబిడ్డకు అండగా తెలుగుదేశం నిలుస్తుందని, ఆడబిడ్డ నిధి ద్వారా 18 సంవత్సరాల నుండి 59 సంవత్సరాలు కలిగిన మహిళకు ప్రతీ నెల రూ.1500, తల్లికి వందనం ద్వారా ఇంటిలో చదువుతున్న ప్రతీ ఒక్కరికి యేటా రూ.15 వేలు, దీపం పథకం ద్వారా యేటా మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇవ్వటం జరుగుతుందని, మహిళలకు బస్సులో ఉచిత ప్రయాణం వంటి అంశాలను మహిళలకు వివరించారు. అదే విధంగా నాడు తెలుగుదేశం హయాంలో అశోక్‌రెడ్డి కృషితో పట్టణంలో త్రాగునీటి సమస్యకు పరిష్కారం చూపాడని, నేడు ప్రతీ ఇంటికి గుండ్లమోటు ద్వారా మంచినీరు వస్తుందంటే ఆయన కృషితోనే సాధ్యం అయ్యిందని గుర్తు చేశారు. మహిళల సంక్షేమం తెలుగుదేశంతోనే సాధ్యమని రాబోవు ఎన్నికల్లో ప్రతీ మహిళా తెలుగుదేశం పార్టీకి, అశోక్ రెడ్డి మద్దతుగా నిలిచి సైకిల్ గుర్తు పై ఓటు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మహిళా నేతలు బొంతా లక్ష్మీదేవి, చిటికెన లలిత,సంద్రపాటి కోటేశ్వరమ్మ,నంద్యాల వరలక్ష్మి, ఆవుల లక్ష్మీదేవి, దూదేకుల కాశమ్మ, పద్మ, కృష్ణవేణి మహిళా కార్యకర్తలు,పట్టణ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## అర్హుల అందరికీ ఓటు హక్కు

**విశాలాంధ్ర-మర్రిపూడి:** గ్రామంలో 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులందరికీ ఓటు ఓటు హక్కు కల్పించే బాధ్యత బిఎల్ఓ లదేనని డిప్యూటీ కలెక్టర్ బి నారద ముని ఆదేశించారు శనివారం నాడు మరిపూడి మండలం వచ్చిన సందర్భంగా ఆయన తాసిల్దార్ కార్యాలయంలో బిఎల్వోలతో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో మాట్లాడుతూ ఎన్నికల అధికారులు ఆదేశాలను తూచా తప్పకుండా పాటించాల్సిన బాధ్యత బిఎల్ఓలపై ఉందన్నారు. విధులలో అలసత్వం చేసినట్లయితే ఎన్నిక అధికారులు తీసుకునే చర్యలకు బాధ్యులు కాగలరన్నారు మండలంలో సవరణకై 1356 దరఖాస్తులు, మరణించిన తొలగించాల్సిన దానికై మూడు వందల యాభై అర్జీలు, చేర్పులకై 150 తాసిల్దార్ చిన్న కృష్ణారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ జగదీశ్వరరావు, ఆర్ఐ, ఎం రమణ, బిఎల్ఓలు, సామేలు, ఏబేలు, సందీప్, కరుణ, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మాలమహానాడు గిద్దలూరు అధ్యక్షుడిగా సాయి

**విశాలాంధ్ర-బేస్తవారిపేట:** మాలమహానాడు గిద్దలూరు నియోజకవర్గ అధ్యక్షునిగా మంచా సాయి నియమితులయ్యారు. ఈ సందర్భంగా మాలమహానాడు జాతీయ అధ్యక్షులు జి. చెన్నయ్య ఆదేశాల మేరకు పల్నాడు జిల్లా అధ్యక్షులు కొమ్మతోటి పౌలు ఆధ్వర్యంలో బేస్తవారిపేటలో శనివారం మాలమహానాడు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సాయి ని నియోజకవర్గ అధ్యక్షునిగా నియమిస్తూ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పౌలు మాట్లాడుతూ నియోజకవర్గంలో మాలమహానాడు అభివృద్ధితో పాటు, దళితుల సమస్యలపై పోరాటం చేయాలని సూచించారు. సాయి మాట్లాడుతూ తనను మాలమహానాడు నియోజకవర్గ అధ్యక్షునిగా నియమించిన జాతీయ అధ్యక్షులు జి. చెన్నయ్య, పల్నాడు జిల్లా అధ్యక్షులు కొమ్మతోటి పౌలులకు కృతజ్ఞతలు తెలియజేశారు. గిద్దలూరు నియోజకవర్గంలో మాలమహానాడు బలోపేతానికి, దళితుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ముందుగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో మాలమహానాడు వినుకొండ నియోజకవర్గ అధ్యక్షుడు కొమ్మతోటి సుధాకర్, గౌరవాధ్యక్షుడు బదుగు సాల్మన్, బొల్లాపల్లి మండల అధ్యక్షుడు రాజేష్, ఏఐసీసీటీయూ అధ్యక్షుడు పల్లపాటి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## నేల తల్లికి నమస్కారం వీరులకు వందనం

**విశాలాంధ్ర-హనుమంతునిపాడు:** నేల తల్లికి నమస్కారం వీరులకు వందనం కార్యక్రమంలో భాగంగా శనివారం నందనవనం, వీరరాం పురం గ్రామాలలో నిర్వహించిన వందన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీటీసీ సూరిశెట్టి నారాయణస్వామి పాల్గొని గ్రామం, పాఠశాలల్లో మొక్కలు నాటడం జరిగింది. అదేవిధంగా అమరవీరుల త్యాగాలను గుర్తు చేసుకుంటూ ప్రతిజ్ఞ చేశారు. గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఎంపీడీవో, సచివాలయ సిబ్బంది, వలంటీర్స్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# రాజీవ్ జ్యోతి యాత్రకు ఘన స్వాగతం

**విశాలాంధ్ర-ఒంగోలు:** స్వర్గీయ రాజీవ్ గాంధీ 33వ వర్ధంతి సందర్భంగా శ్రీ పెరంబదూర్ నుండి న్యూఢిల్లీ బయలుదేరిన రాజీవ్ జ్యోతియాత్ర శుక్రవారం రాత్రి ఒంగోలు చేరుకుంది. చెన్నై గ్రేటర్ సిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు శామ్యూల్ ద్రవ్యం బృందం రాహుల్ గాంధీ జ్యోతిని ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీపతి ప్రకాశం కు ఒంగోలులో అందజేశారు. శనివారం ఉదయం రాజు జ్యోతి యాత్ర ర్యాలీ నెల్లూరు బస్టాండ్ మీదుగా మున్సిపల్ కార్పొరేషన్,జయరాం టాకీస్,సాయిబాబా గుడి మీదుగా మంగమూరు రోడ్డు లోని రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి రాజీవ్ గాంధీ చేసిన సేవలను కొనియాడారు. సివిఎం రోడ్రింగ్ రూమ్ దగ్గర,కోర్టు సెంటర్ దగ్గర ప్రచార వాహనంలో ప్రసంగించారు. ఈ సందర్భంగా శ్రీపతి ప్రకాశం మాట్లాడుతూ తమిళనాడు శ్రీపెరంబదూర్ నుండి రాజీవ్ గాంధీ జ్యోతి యాత్ర కమిటీని అభినందించారు. రాజీవ్ గాంధీ చేసిన సేవలు సాంకేతిక రంగంలో చేసిన అద్భుతాలు కనీ విని ఎరగనివని కొనియాడారు. రాష్ట్రంలో పిసిసి అధ్యక్షులు శ్రీ గిడుగు రుద్ర రాజు గారి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవం సంతరించుకుంటుందని రాజీవ్ గాంధీ విగ్రహం ఒంగోలులో శ్రీపతి కుటుంబం స్వర్గీయ రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం దిశగా అడుగులు వేస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు. రాబోవు రోజుల్లో రాహుల్ గాంధీ గారిని ప్రధానిగా చూడబోతున్నామని జోస్యం చెప్పారు,ఈ యాత్ర 20వ తేదీకి ఢిల్లీ దిగ్విజయంగా చేరుతుందని యాత్ర సభ్యులంతా జాగ్రత్తగా ఢిల్లీ వెళ్లాలని తెలియజేశారు. అనంతరం రాజీవ్ జ్యోతి యాత్ర బృందానికి అల్పాహార విందు ఇచ్చి మంగమ్మ కాలేజీ దగ్గర యాత్రకు వీడ్కోలు పలికారు.ఒంగోలులో యాత్రను దిగ్విజయం చేసిన పిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీపతి ప్రకాశం గారిని యాత్రకు సారథ్యం వహిస్తున్న ద్రవ్యం గారు పార్టీ కండువా కప్పి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పీసీసీ అధికార ప్రతినిధి శ్రీపతి సతీష్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాజకుమార్,పీసీసీ సభ్యులు గాదె లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ గెలుపునకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**విశాలాంధ్ర-గిద్దలూరు:** పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గంలోని మండల అధ్యక్షులు,క్లస్టర్,యూనిట్ ఇంచార్జ్ లతో గిద్దలూరు టీడీపీ ఇంచార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డి అధ్యక్షతన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాబోవు ఎన్నికల్లో తెలుగుదేశం బలోపేతానికి కృషి చేయాలనీ, ప్రతీ మండలంలో,క్లస్టర్ లో,యూనిట్ లో అప్రమత్తంగా ఉండాలని ఓటర్ వెరిఫికేషన్ లో,చురుగ్గా పాల్గొని పారదర్శకమైన ఓటర్ల జాబితాను రూపొందించుకోవాలని,ప్రతీ బూత్ లో కొత్త ఓటర్ల చేరికలు, డెత్ ఓటర్ల ను తొలగించడం, మార్పులు చేర్పులు వంటి అంశాల పై దృష్టి పెట్టాలని, వైసీపీ అరాచక పాలనను ప్రజలకు వివరించి,నాడు తెలుగుదేశం హయాంలో జరిగిన అభివృద్ధిని గుర్తు చేయాలన్నారు. అనంతరం నియోజకవర్గ పరిశీలకులు పొన్నెబోయిన చెంచలబాబు యాదవ్ మాట్లాడుతూ, గిద్దలూరు నియోజకవర్గంలో తెలుగుదేశం జెండా ఎగరటం ఖాయమని అశోక్ రెడ్డి గారి గెలుపు కోసం ప్రతీ కార్యకర్త కష్టపడి పని చేయాలనీ, ప్రతీ ఓటు కీలకమైనదని అప్రమత్తంగా ఉండి ఓటర్లను తెలుగుదేశం పార్టీ వైపు మొగ్గు చూపే విధంగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు,ప్రధాన కార్యదర్శులు,క్లస్టర్ ఇంచార్జ్ లు, యూనిట్ ఇంచార్జ్ లు,తెలుగుదేశం ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## టీడీపీ నాయకుడు కృష్ణార్జున రెడ్డి మృతి

**విశాలాంధ్ర-హనుమంతునిపాడు:** మండలంలోని ముప్పలపాడు గ్రామంలో శనివారం టీడీపీ కార్యకర్త వెండిదండి క్రిష్ణార్జునరెడ్డి అనారోగ్యముతో మృతి చెందారు. ఈ విషయం తెలిసిన వెంటనే టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి పాల్గొని వెండిదండి కృష్ణార్జునరెడ్డి భౌతికదేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆ గ్రామ పార్టీ అధ్యక్షులు దిరిశనం హనుమారెడ్డి, రిటైర్డ్ ఉపాధ్యాయులు కోటపాటి శేషయ్య, పెనుమల బాలయ్య, రాయల్లా సుబ్బయ్య,చంద్ర, బొప్పరాజు పరుశురాం, మరియు తదితర టీడీపీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఉచితంగా గడ్డి విత్తనాలు పంపిణీ

**విశాలాంధ్ర-వెలిగండ్ల:** గడ్డి విత్తనాలను ఉచితంగా వినియోగించుకొని పాడి పశువుల ద్వారా పాడి రైతులు లబ్ధి పొంద వచ్చని పశు వైద్యాధికారి ఆర్ హను మాన్ అన్నారు. శనివారం మండలంలోని పందువ నాగులవరంలో రిలయన్స్ సకారంతో కాపఫ్ 31 రకానికి చెందిన గడ్డి విత్తనాలను ఉచితంగా అందజేశారు. పశువైద్యాధికారి ఆర్ హనుమాన్ మాట్లాడుతూ పశు యాజమాన్యులు తప్పనిసరిగా వ్యాక్సిన్లు వేయించాలని పలు రకాల వ్యాధులనుండి దూరం చేసుకునేందుకు యాక్షన్ ఉపయోగపడుతుందని అన్నారు. సరదస్ ఎన్జీవో వెలిగండ్ల ఇన్చార్జి వి. చిన్న బాబు వెటర్నరీ అసిస్టెంట్ మాల్యాద్రి పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.

## బండ్ల బాబుపై దాడిని ఖండిస్తున్నాం

**విశాలాంధ్ర-చీరాల రూరల్:** వేటపాలెం మండలం రామన్నపేట ఉప ఎన్నికల్లో నామినేషన్లు సమర్పించడానికి వెళ్లిన మాజీ ఎంపీటీసీ బండ్ల బాబుపై దాడి సరికాదని, ఈ చర్యను ఖండిస్తున్నామని జాతీయ చేనేత ఐక్య వేదిక కన్వీనర్ శీలం వెంకటేశ్వర్లు అన్నారు. అతను బీసీలలో చేనేత కులానికి చెందిన వ్యక్తి అని అన్నారు. నియోజకవర్గంలో కరణం బలరామ కృష్ణమూర్తి విజయానికి అందరం కృషిచేశామని గుర్తు చేశారు.రాజకీయాలు వేరు వేరుగా ఉంటాయని, అన్నిటికీ అతీతంగా తామందరం కరణం బలరామ కృష్ణమూర్తి విజయానికి పాటు పడ్డామని, బండ్ల బాబుపై కరణం అనుచరులు దాడి చేయడం సరికాదు అని అన్నారు.

## జవాన్ల త్యాగాలు మరువలేనివి

**విశాలాంధ్ర-నాగులుప్పలపాడు:** దేశ రక్షణలో జవాన్ల త్యాగాలు మరువలేనివని ఎంపీపీ నలమలపు అంజమ్మ కృష్ణారెడ్డి అన్నారు. స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ద్వామా ఆధ్వర్యంలో గ్రామపంచాయతీలో నిర్వహిస్తున్న నేలతల్లికి నమస్కారం వీరులకు వందనం వసుదకు వందనం కార్యక్రమంలో భాగంగా శనివారం పోతవరం, కొత్తకోట గ్రామాలలో నిర్వహించిన కార్యక్రమాలలో ఎంపీపీ పాల్గొని వీరుల త్యాగాలకు గుర్తుగా ఏర్పాటు చేసిన స్థూపాలకు హారతి ఇచ్చారు. జాతీయ సమైక్యత కోసం అందరూ పాటుపడాలని ప్రతిజ్ఞ చేయించారు .మొక్కలు నాటారు. రిటైర్డ్ జవాన్లు చిన్నం సురేష్ చిన్నం రమేష్‌లను శాలువా కప్పి సన్మానించారు మన దేశం ఎంతో గొప్పదని దేశ సంస్కృతిని చాటి చెప్పాలని ఎంపీపీ దంపతులు సూచించారు. కార్యక్రమంలో వైకాపా రాష్ట్ర వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి నల్లమలపు కృష్ణారెడ్డి, ఎంపీడీవో జయమణి, ఎంపీటీసీ పొద పవన్, సర్పంచులు శీలం రేణుక సురేష్, చిన్నం సుజాత, పోలినేని కోటేశ్వరరావు, ఇమ్మిశెట్టి బాలకృష్ణ, గండు హరిబాబు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తే చర్యలు

**విశాలాంధ్ర-చీరాల:** రెచ్చగొట్టు వ్యాఖ్యలు చేస్తే కఠిన చర్యలు తప్పని డీఎస్పీ ప్రసాదరావు హెచ్చరించారు. శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ వేటపాలెం మండలంలోని రామన్నపేట గ్రామ పంచాయతీ 6, 10 వార్డు లకు ఉప ఎన్నికల నామినేషన్ ప్రక్రియలో మాజీ ఎమ్మెల్యే , పర్చూరు వైసీపీ ఇంచార్జీ ఆమంచి కృష్ణ మోహన్ చీరాల వైసీపీ ఇంచార్జీ కరణం వెంకటేష్ బాబు వర్గాల మధ్య జరిగిన ఘర్షణలో పోలీసులు వెంటనే స్పందించామన్నారు. అక్కడ గుంపును చెదరగొట్టి, అక్కడి పరిస్తితిని పూర్తిగా అదుపులోకి తీసుకొని ప్రశాంత వాతావరణం తీసుకువచ్చామన్నారు. తాజాగా రామన్నపేట ఘటనపై జనసేన నాయకుడు ఆమంచి శ్రీనివాసరావు ( స్వాములు) మీడియా సమావేశం పెట్టి చీరాల వైసీపీ ఇంచార్జీ కరణం వెంకటేష్ బాబును పరుష పదజాలంతో దుషిస్తూ, దూషణలను తన ఇంటి వద్ద నుండి సోషల్ మీడియా వాట్సప్ గ్రూప్‌ల ద్వారా పంపి, వివిధ సమూహాల మధ్య శతృత్వం కలిగించే విధంగా, ప్రజా ప్రశాంతతకు భంగం కలిగించే విధంగా మాట్లాడారన్నారు. అతని వాఖ్యల వల్ల చీరాల అసెంబ్లీ నియోజకవర్గంలో ఉద్రిక్తత వాతావరణం ఏర్పడుతుందన్నారు. సోషల్ మీడియాలో మాట్లాడిన మాటలు రెచ్చగొట్టే విధంగా ఉండటంతో అతని మీద చట్టపరంగా వేటపాలెం పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ప్రజల మధ్య గొడవలు జరిగే విధంగా మాట్లాడినా, లేదా సోషల్ మీడియా వాట్సప్‌ల ద్వారా రెచ్చగొట్టే మాటలు చేస్తే వారిపై చట్టపరంగా కఠిన చర్యలుతీసుకుంటామని డీఎస్పీ హెచ్చరించారు.

## ఐసీఎంఆర్ ఖాళీల భర్తీపై మాగుంట ప్రశ్న

**విశాలాంధ్ర-ఒంగోలు:** ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్‌కు మూడు సంవత్సరాలలో మంజూరుచేసిన పోస్టులు, నిల్వవున్న ఖాళీలు, వాటి సత్వర నియామక చర్యల గురించి ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి ముగిసిన పార్లమెంటు సమావేశాలలో ప్రశ్నించారు. దీనికి కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ సహాయక మంత్రి ఎస్పీ సింగ్ బఘెల్ సమాధానమిస్తూ గడచిన మూడేళ్లల్లో శాస్త్రీయ కేడర్ 876 పోస్టులు, సాంకేతిక కేడర్ 2,811 పోస్టులు, పరిపాలన కేడర్ 1,580 పోస్టులు మంజూరుకాగా, 2023 నాటికి వరుసగా 142, 1230, 799 పోస్టులు ఖాళీగా వున్నాయని, శాస్త్రీయ కేడర్ 41 పోస్టులకు, సాంకేతిక కేడర్ 983 పోస్టులకు సంబంధించి నియామకాల ప్రక్రియ ఈ సంవత్సరంలో జరుగుచున్నదని తెలిపారు. ఖాళీల సత్వర నియామకానికి ఐకార్ సంస్థ అనేక కార్యక్రమాలు చేపట్టినను, కోవిడ్ మహమ్మారి ప్రభావంతో 2020-2022ల్లో నియామక ప్రక్రియ బాగా మందగించినదని, ప్రస్తుత సంవత్సరంలో ఒక క్రమ పద్ధతిలో నియామకాల ప్రక్రియ చురుగ్గా జరుగుతోందని, అనేక స్థానాలలోని పరిపాలన కేడర్ పోస్టులు పునరుద్ధరించ బడ్డాయని కేంద్ర మంత్రి తెలియజేశారు.

## యాదవుల ఆత్మీయ సమావేశాన్ని బహిష్కరించండి

**విశాలాంధ్ర-ఒంగోలు:** ఈనెల 14వ తేదీన పుంగనూరులో జరుగు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యాదవుల ఆత్మీయ సమావేశాన్ని బహిష్కరించాలని ప్రకాశం జిల్లా యాదవ జేఏసీ జిల్లా అధ్యక్షులు చిరుమామిళ్ల గోపి కృష్ణ యాదవ్ ఒక ప్రకటనలో తెలిపారు. యాదవ కులాన్ని బలహీనపరచడానికి కుట్రపూరితంగా అగ్రకులానికి చెందిన వ్యక్తులు చేయు ప్రయత్నాన్ని తిప్పి కొట్టండి అదే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రెడ్డి ఆత్మీయ సమావేశం పెట్టగలరని ప్రశ్నించారు. స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలైనా నేటికీ యాదవులను ఓటు బ్యాంకుగా అన్ని రాజకీయ పార్టీని వారు ఉపయోగించుకుంటున్నారే తప్ప యాదవులు చేసిన మేలు ఏమీ లేదని అన్నారు ఇకనైనా యాదవులు కళ్ళు తెలిసి అగ్రకులాలు రాజకీయ ఆధిపత్యం పై పోరాటం చేయాలే తప్ప రామచంద్రారెడ్డికి ఒత్తాసుగా యాదవుల ఆత్మీయ సమావేశం విచిత్రంగా ఉన్నదని అన్నారు.

## మణిపూర్ ఘటనపై సభ జయప్రదం చేయాలి

**విశాలాంధ్ర-ఒంగోలు:** ఆసరా ఆధ్వర్యంలో మణిపూర్ హింసాత్మక ఘటనలపై ఈనెల 15వ తేదీ మంగళవారం ఉదయం 10 గంటలకు స్థానిక మల్లయ్య లింగం భవన్లో సభ జరుగుతుందని ఆసరా అధ్యక్షుడు చిడి పోతు వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలయజేశారు. ఈ సభకు ముఖ్య ఉపన్యాసకులుగా దారి దీపం మాసపత్రిక సంపాదకులు డి వి వియస్ వర్మ, ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి రాష్ట్ర గౌరవాధ్యక్షులు నల్లూరి వెంకటేశ్వర్లు, సీనియర్ జర్నలిస్టు నాతని భూపతి రావు, కమ్యూనిజం పత్రిక ఎడిటర్ ఎంసీ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొంటున్నారు. కావున ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని సభ ను జయప్రదం చేయవలసిందిగా కోరారు.

## డ్రమ్స్ సీడర్‌తో వరి సాగులో బహుళ ప్రయోజనాలు

**విశాలాంధ్ర-తాళ్లూరు:** వరి సాగులో అధునాతన పద్ధతులలో ఒకటైన డ్రమ్ సీడర్ తో వరి సాగులో బహుళ ప్రయోజనాలు పొందవచ్చని మండల వ్యవసాయ అధికారి బి ప్రసాదరావు అన్నారు. క్షేత్ర పర్యటనలో భాగంగా తూర్పు గంగవరం గ్రామంలో డ్రమ్స్ సీడర్ తో వరి నాట్లను వేసే పద్ధతులను స్వయంగా రైతులకు అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన ఒక రైతు గుద్దేటి బాలకృష్ణారెడ్డి కి చెందిన 1.5ఎకరాల భూమిలో బి పి టి వరి డ్రమ్స్ సీడర్ తో సాగు చేసే విధానాన్ని చేసి చూపించారు. స్వయంగా రైతులాగా ఎంపీడీవో ప్రసాదరావు డ్రమ్స్ సీడర్ తో విత్తనాలు ఎలా వేయాలో రైతులకు చేసి చూపించడం పై రైతులు ఆయనను అభినందించారు. ఏఈఓ నాగరాజు, ప్రకృతి వ్యవసాయ సాగు మండల కోఆర్డినేటర్ పి నరసింహులు, ఐసిఆర్‌పి నరేష్, రైతులు పాల్గొన్నారు.

## సర్వసభ్య సమావేశ నిర్వహణపై ఎంపీడీవో వివరణ

**విశాలాంధ్ర-తాళ్లూరు:** శనివారం మండల కేంద్రమైన తాళ్లూరులోని మండల పరిషత్ కార్యాలయంలో ప్రారంభమైన మండల సర్వసభ్య సమావేశం కొద్ది నిమిషాల్లోనే అర్ధాంతరంగా ముగియడం పట్ల మండల విలేకరులు ఎంపీడీఓను వివరణ కోరారు. దీనిపై ఇన్చార్జ్ ఎంపీడీవో వై శ్రీనివాసరావు మాట్లాడుతూ మండల సర్వసభ్య సమావేశ కన్వీనర్‌గా తాను సమావేశాన్ని ఏర్పాటు చేయడం వరకే తన పని అని సమావేశం నిర్వహణ మొత్తం అధ్యక్షుల వారి చేతిలో ఉంటుందని ఆయన తెలిపారు. సమావేశం అర్ధాంతరంగా ముగియడానికి కారణమైన కార్యదర్శులు, గ్రామ రెవెన్యూ అధికారులు ఈ సమావేశానికి ఎందుకు ఆహ్వానించలేదని విలేకరులు ప్రశ్నించగా దానిపై ఆయన వివరణ ఇస్తూ గ్రామ కార్యదర్శులు మండల సర్వసభ్య సమావేశానికి రానవసరం లేదని, వారికి సంబంధించిన పై అధికారిగా ఎంపీడీవో, ఈవోఆర్డీలు గ్రామ అభివృద్ధి సమస్యలపై వివరణ ఇవ్వవలసి ఉంటుందని ఆయన తెలిపారు. అదేవిధంగా గ్రామ రెవెన్యూ అధికారులకు ఈ సమావేశానికి ఆహ్వానించాల్సిన అవసరం లేదని వారి స్థానంలో ఎంఆర్ఓగా తహసిల్దార్ ప్రజా సమస్యలపై వివరణ ఇస్తారని ఆయన తెలిపారు. మండల పరిషత్తు సమావేశంలో సమావేశ విధివిధానాల ప్రకారం తాను నిర్వహించానని ఎక్కడ ఏకపక్షంగా వ్యవహరించలేదని ఆయన వివరణ ఇచ్చారు.

## ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**విశాలాంధ్ర-మార్కాపురం:** గడప గడపకు మన ప్రభుత్వంలో భాగంగా ఎమ్మెల్యే కేపీ నాగార్జున రెడ్డి పట్టణంలోని 16వ బ్లాక్లో రెండో రోజైన శనివారం పర్యటించారు. ప్రజా సంక్షేమమే పరమావధిగా వైసిపి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఎమ్మెల్యే కేపీకి వార్డు ప్రజలు ఘన స్వాగతం పలికారు. మున్సిపల్ చైర్మన్ చిర్లంచర్ల బాల మురళి కృష్ణ, వైసీపీ పట్టణ అధ్యక్షులు, మున్సిపల్ వైస్ చైర్మన్ ఎస్ కె ఇస్మాయిల్, 16వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ దారి వేముల హర్షిత బాబి, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యురాలు జీ వనజాక్షి, మున్సిపల్ కౌన్సిలర్లు డీ భాగ్యలక్ష్మి, డాక్టర్ కనకదుర్గ పాల్గొన్నారు.

## యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

**విశాలాంధ్ర-గిద్దలూరు:** ప్రతి మనిషి యోగ, సుదర్శన క్రియ చేయడం వల్ల సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ పురుషోత్తం రెడ్డి, బీవీ నారాయణరెడ్డి అన్నారు. ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆధ్వర్యంలో జరిగే పాన్ ఇండియా కోర్స్ హ్యాపీనెస్ ప్రోగ్రాం ఆనంద ఉత్సవంలో భాగంగా ఈ నెల 9వ తేదీ నుండి 13 వరకు స్థానిక కాశిరెడ్డి నాయన ఆశ్రమం నందు యోగా శిక్షణ నిర్వహిస్తున్నారు. పశుసంవర్ధక శాఖ ఏడి డాక్టర్ వేణుగోపాలు, డాక్టర్ బాలు నాయక్, డాక్టర్ శివారెడ్డి బిఎస్ఎన్ఎల్ విశ్రాంత ఉద్యోగి బి పోలయ్య, అంబటి శ్రీనివాసులు రెడ్డి, తిరుమల టింబర్ డిపో యజమాని షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు.

## కరెంట్ షాక్‌తో ఆవు మృతి

**విశాలాంధ్ర-హనుమంతునిపాడు:** మండలంలోని వాలిచర్లలో శని వారం కరెంట్ షాక్ తగిలి ఆవు మృతి చెందడం జరిగింది. ఆవుకు సంబంధించిన యజ మాని రైతు బైనబోయిన ఎర్రయ్య మాట్లాడుతూ కరెంట్ అధికారుల నిర్లక్ష్యం వల్ల నా ఆవు చనిపోయిందని రైతు ఆవేదన వ్యక్తం చేశాడు. అధికారుల నిర్లక్ష్యం వల్ల ఈ సంఘటన జరిగింది. అధికారులు తనకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఆవేదన వ్యక్తం చేశాడు.